మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు


సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 186 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad






'జర్నలిస్టు' అనే పదాన్నే మార్చేస్తాం

# ఫ్యూచర్ సిటీలో కొత్తజర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

- అసలు కంటే కొసరే ఎక్కువయ్యారు
- యూట్యూబ్, ఆన్‌లైన్ మీడియాను గుర్తించం
- అర్హులైన వారందరికీ న్యాయం చేస్తాం
- విలేకరులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు
- వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు):

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. "గతంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనమే పెంచుకోవాలి""గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్‌కు నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఏ వర్గంలో అయినా కొందరు చేసే పని వల్లనే ఇబ్బంది కలుగుతోంది. గతంలో సచివాలయానికి వెళ్లేందుకు మాకే అనుమతి లేదు. కొంత మందికి పాస్‌లు ఇచ్చి లోపలికి రప్పించి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉంది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిందని తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో జే.ఎన్. జే. హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం సీఎం పాల్గొని లబ్దిదారులకు భూమి స్వాధీన పత్రాల అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు." జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు. వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్సార్ నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవు. మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది. వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు. ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే పరిస్థితులు దాపురించాయి.

# వరద బాధితుల్ని ఆదుకుంటాం

- రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం
- రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి
- వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- సాయం చేయడం మాని బురద రాజకీయాలు చేస్తోన్న బీఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు):

ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. నగరంలోని 16వ డివిజన్ దంసాలపురం, తిరుమలాయపాలెం, రాకాసి తండాలోని పరిస్థితులను తెలుసుకున్నారు. వరదలో కొట్టుకుపోయిన ఇళ్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ఓదార్చారు. పలువురికి నిత్యావసరాలను పంపిణీ చేయడంతో పాటు పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ ఉన్నారు. మున్నేరు ముంపుతో అల్లకల్లోమైన ఖమ్మం జిల్లాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కాలనీల్లో పరిశీలిస్తూ బాధితులతో మాట్లాడారు. అనంతరం వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పర్యటించారు. ఖమ్మంలోని 16వ డివిజన్ దంసాలపురం, పాలేరు నియోజకవర్గం తిరుమాలాయపాలెం, రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైపరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కొవాలన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు. వర్ష ప్రభావిత ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిని పూర్తి స్థాయిలో అందరం ఆదుకోవాలి. సామాజిక సంస్థలు కానీ ప్రభుత్వాలు కానీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్టేట్ డిజాస్టర్‌కు సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. కావాల్సినన్ని నిధులు కేంద్రం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాధికారులు నష్ట సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో తీసుకోవడం అయ్యాక ప్రజలకు కావాల్సినవి చేస్తారు." అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సాయం రాష్ట్ర సర్కార్ ఎప్పుడు ఆశిస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## పొలిట్రిక్స్

భూ కబ్జాదారుల
గుండెల్లో బెదురు,
ఎప్పుడెవరి కొంపకో
హైడ్రాతో ఎసరు !

నువ్వు, నేను తేడా
లేకుండా బుల్డోజర్,
ఎవడైతే తనకేంటి
చెరువుల చుట్టే నజర్ !

- న్యాలకంటి నారాయణ
9346200066

# నిండు కుండలా ఎస్సారెస్పీ శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్

నిజామాబాద్ సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):

నిండు కుండలా ఎస్సారెస్పీ శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టంతో జలకళ తో ఉట్టి పడుతున్నది. 1091 అడుగులు 80 టిఎంసి ల నీటి నిల్వలతో నిండి పోయిన ప్రాజెక్ట్. 76 వేల క్యూసెక్ ల ఇన్ ఫ్లో రావడంతో 16 గేట్స్ ఎత్తి వేసి నీటిని దిగువకు వదులుతున్న అధికారులు. దావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అధికారులు.






# అమెరికాతో బంధం బలోపేతం

- నా పర్యటనలో ఆ దిశగా కృషి చేస్తా : రాహుల్ గాంధీ

వాషింగ్టన్ (ప్రజా మంటలు):

భారత్-అమెరికా సంబంధాల బలోపేతానికి కృషి చేస్తానని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన అమెరికా పర్యటన ఆదివారం మొదలైంది. దీనిపై ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ.." ప్రవాస భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యుల నుంచి డల్లాస్‌లో లభించిన ఆత్మీయ స్వాగతానికి సంతోషిస్తున్నాను. అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటనలో కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన అమెరికా పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. సెప్టెంబర్ 8వ తేదీన డల్లాస్‌లో, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో పర్యటన జరగనుంది. ఈ సారి పర్యటనలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, థింక్ ట్యాంక్ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇక యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఆయన విద్యార్థులు, విద్యావేత్తలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. ఈ పర్యటనపై గతంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. రాహుల్ పర్యటన అధికారికంగా కాదని.. వ్యక్తిగత హోదాలో చేపట్టిందని వెల్లడించారు. ఆయన క్యాపిటల్ హిల్స్‌లో పలువురు వ్యక్తులను కలుసుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాహుల్ ప్రతిపక్ష నేతగా ఎన్నికైన నాటినుంచి ఆయన్ను ఆహ్వానిస్తూ.. పలు దేశాల దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తాయని పిట్రోడా పేర్కొన్నారు. తాజా పర్యటనలో రాహుల్ గాంధీ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే విలేకర్ల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రజా నాడి






భారత బార్డర్ లో తెలంగాణ యువతి మృతి. గుజరాత్ సెక్యూరిటీ ఫోర్స్ బార్డర్లో విధులు నిర్వహిస్తున్న యువతి రామగుండం ఎన్టీపీసీ సుభాష్ నగర్ కు చెందిన బల్ల గంగ భవాని. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హైదారాబాద్ దిల్ సుఖ్ నగర్ లో కాలి బూడిదైన వినాయక మండపం

హైదారాబాద్ సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):



దిల్ సుఖ్ నగర్ లో అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వినాయక మండపం దగ్ధమైంది. మెయిన్ స్విచ్ ఆన్ చేసే క్రమంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ అయి డెకరేషన్ సామగ్రికి మంటలు అంటుకుని, మండపం మొత్తం కాలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలని నివాహకులకు అధికారులు హెచ్చరిస్తున్నారు.

## అర్జున్ అవార్డ్ గ్రహీత రవికాంత్ రెడ్డికి సన్మానించిన జిల్లా వాలీబాల్ అసోసియేషన్

గొల్లపల్లి సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
అర్జున్ అవార్డు గ్రహీత శ్రీ రవికాంత్ రెడ్డి నివాసంలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాయింట్ సెక్రెటరీలు అసోసియేట్ మెంబర్లు పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సన్మానించారు. గొల్లపల్లి మండల సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు గురజాల బుచ్చిరెడ్డి, మండల జగన్, తాజుద్దీన్, ఇతరలు ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా కింద 2 శాతం రిజర్వేషన్ ఎలాంటి రాత పరీక్ష లేకుండా ఉద్యోగాల ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.







## రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్ ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్య

రాయికల్ సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా రాయికల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్, గౌరవ అధ్యక్షులుగా ఎం.డి ముజాఫర్, ఉపాధ్యక్షులుగా మచ్చ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్య, కోశాధికారిగా గుర్రాల వేణు, సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి రఘుపతి, కార్యవర్గ సభ్యులుగా బొమ్మకంటి వెంకటరమణ, పటేల్ నరేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, వాసరి రవి యాదవ్, వాసం లింబాద్రి, ఎనుగంటి రవి లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకర్ మాట్లాడుతూ.... రాయికల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధి, పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



## ఎం.ఎన్.కే. లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

సికింద్రాబాద్ సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
బోయగూడా ఎం.ఎన్.కే విఠల్ సెంట్రల్ కోర్టు అపార్ట్మెంట్ లో గత 13 ఏళ్లుగా నిర్విఘ్నంగా వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. ఈసారి కూడా అపార్ట్ మెంట్ ఆవరణలో భారీ గణేషుడి విగ్రహం పెట్టి, అపార్ట్మెంట్ వాసులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెంట్ డాక్టర్. జి హనుమాన్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ మోహన్ దాస్, ట్రెజరర్ మాధవరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాసన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో 52 అడుగుల మట్టి వినాయకుడు

### త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో 40 అడుగుల వినాయకుడు

జగిత్యాల సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
పట్టణ బైపాస్ రోడ్డు సాయి బాబా గుడి దగ్గర గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 అడుగుల మట్టి వినాయకుణ్ణి ఆవిష్కరించి, జగిత్యాల పట్టణ వాణినగర్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 అడుగుల మహా వినాయకుణ్ణి ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. అంతకుముందు కాంతి భవన్ రావణ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఆగమన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ లు, నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.









## 41 ఏండ్లుగా ఘణనాథుడి సేవలో.... మేడి బావి గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
సికింద్రాబాద్ సీతాఫల్మండి డివిజన్ లోని మేడి బావి గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులు వినాయక నవరోత్రోత్సవాలను గత 41 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. తమ కాలనీలోని ప్రజల సహకారాలతో నిర్విఘ్నంగా ప్రతి ఏటా గణేష్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నమని ఆర్గనైజర్లు తెలిపారు. ఈసారి 12 ఫీట్ల గణపతిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. ఈసందర్భంగా తొమ్మిది రోజుల పాటు వినాయకుడి సన్నిధానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.



## కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి కుటుంబానికి చేయూత

ఎల్కతుర్తి సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
గుండెపోటుతో మృతి చెందిన తమ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కుటుంబానికి పాఠశాల పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రల చంటి గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. రూ.50 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతనితో చదువుకున్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. 2005-06 సంవత్సరం 10వ తరగతి వరకు హాస్టల్ లో చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు.చంటి కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదే కోహెడ గురుకుల పాఠశాల లో చదువుకున్న విద్యార్థుల కోసం కోహెడ గురుకుల సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని,ఎవరికి ఏ ఆపద వచ్చిన సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా ఉంటామని వారు అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో కోహెడ హాస్టల్ పూర్వ విద్యార్థుల బృందం జేరిపోతుల జనార్దన్, మేడి శ్రీనివాస్, ఆరేపల్లి కిరణ్, లంకదాసరి కళ్యాణ్, పెద్దెల్లి మహిపాల్, కౌటం శేఖర్, ఆరే శరత్, కనగండ్ల అజయ్, జక్కనపల్లి రాజు లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షునిగా బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం

### మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, గీకురు రవీందర్



చిగురుమామిడి సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
టిపిసిసి అధ్యక్షునిగా బొమ్మ మహేష్ గౌడ్ నియామకం పట్ల తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశము లో గీకురు రవీందర్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుని నియామకం వల్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్రములో బడుగు బలహీన వర్గాలకు తగు ప్రాధాన్యత కల్పించడమే గాక వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడు తుందనే విషయం స్పష్టమవుతుందన్నారు. రాష్ట్ర పార్టీలో ఉన్నతమైన, కీలకమైన పదవి బహుజనులకు కేటాయించి సామాజిక న్యాయం పాటించడం పట్ల బడుగు బలహీన వర్గాల నుండి సర్వత్రా హర్షం వెలుబుచ్చుతున్నరన్నారు. రాబోయే కాలములో బిసిలు రాజ కీయంగా, సామా జికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా అభ్యున్నతికి దోహద పడుతుందన్నారు. కామారెడ్డి లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం నూతన బీసీ కమీషన్ ఏర్పాటు చేయడం, కుల గణన చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించడం బీసీ సామాజిక, రాజకీయ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశు ద్ధికి నిదర్శనమన్నారు. అంకిత భావం, నిబద్ధతతో పనిచేసిన మహేశ్ గౌడ్ నాయకత్వములో రాష్ట్రములో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజాపాలన ప్రజలకు మరింత చేరువవుతాయని ఆశాభావము వ్యక్తం చేశారు. ఈ పత్రికా సమావేశములో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షు లు చీకుట్ల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పిఎస్ హెడ్మాస్టర్ పోస్టులకు పదోన్నతులు ఎమ్మెల్సీ రాగోత్తం రెడ్డి ,జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





జగిత్యాల సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
జీవో 11,12 లను సవరించి దసరా సెలవుల్లో 6500 ప్రాథమిక పాఠశాలలకు హెడమాస్టర్ పోస్టులు సృష్టించి డిఈడి, బిఎడ్ అర్హత కలిగిన సీనియర్ ఎస్జిటి ఉపాధ్యాయులకు పదోన్నతి ద్వారా అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్సీ కూర రగోత్తం రెడ్డి అన్నారు. జగిత్యాల పొన్నాల గార్డెన్ లో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశం కు ముఖ్య అతిధి గా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ...పీఎస్ హెడ్మాస్టర్ పోస్టుల మంజూరుతో బీఎడ్ ఎస్జిటిలకు న్యాయం చేస్తామన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి మన పీఆర్టియుటిఎస్ సంఘానికి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం పార్ట్ టైం స్కెల్ ఇప్పించేందు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశా లలకు ఉచిత విద్యుత్ ఇప్పించామని గుర్తు చేశారు.దసరా కు రెండు డీఏ లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు దశల వారీగా చెల్లించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి, పేద పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, కామారెడ్డి అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కామలాకర్ రావు, గాయిత్రి దేవి, జామునదేవి,సురేఖ,రాజు, చిన్నయ్య, రాజశేఖర్, సత్యనారాయణ, చంద్రప్రకాష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక:**
జిల్లా అధ్యక్షులుగా బోయినపెల్లి ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గా యాళ్ల అమర్నాథ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కన్నవేని మల్లారెడ్డి, దన్నపునేని వేణుగోపాలరావు, సంఘనపట్ల ప్రశాంతి, ఉపాధ్యక్షులుగా అడ్డగట్ల శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, కట్ల రమేష్, అప్పిడి సత్యనారాయణ రెడ్డి, బూరుగుపల్లి నరసింహారావు, మహిళా ఉపాధ్యాయులుగా గూడూరి శ్రీదేవి, కార్యదర్శులుగా దొంతి సతీష్, నడిగడ్డ రాజు, ఈగ శ్రీధర్ కుమార్, వేముల హరినాథ్, అనుమల నరేందర్, వడ్లగట్ల ప్రేమలత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



జగిత్యాల ప్రెస్ క్లబ్ భవన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 2వ రోజు గణనాథుని పూజలో పాల్గొన్న పాత్రికేయులు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం అంటే 'ప్రజా ప్రయోజనం' కాంగ్రెస్ ప్రభుత్వం అంటే 'వ్యక్తిగత ప్రయోజనం'

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్



జగిత్యాల సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లాలోని పట్టణ మరియు పల్లెల్లో పారిశుధ్య నిర్వహణ లోపం మరియు గత కొద్దిరోజులుగా పెరుగుతున్న విషజ్వరలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్య వైఖరి తీరు పై మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు,జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్

కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో డెంగీ జ్వరాలతో జనం ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని అమలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో గత నెల రోజులుగా విషజ్వరాలు తీవ్రంగా పెరిగిపోతూనే ఉన్నాయి. ప్రాణంతకమైన డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఆగస్టు చివరి నాటికే ఎనిమిదిన్నర లక్షల మందికి పైగా విషజ్వరాల భారిన పడినట్లు తెలుస్తోంది!

ఒకే బెడ్ మీద ముగ్గురు నుంచి నలుగురికీ వైద్య అందిస్తున్న పరిస్థితి.!

ఆగస్టు 27న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ చెప్పిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో 4,459 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి..! కాని డెంగీ కేసుతోనే కాదు, ఇతర ఏ విషజ్వరం వల్ల ఒక్క మరణం సంభవించలేదని అన్నది రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నివేదిక..!

డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది.. కానీ పత్రికల్లో డెంగీ తో ప్రజలు చనిపోతున్నారని రోజు వార్తలు వస్తున్నాయని ప్రభుత్వం నిజాలను ఎందుకు దాచి పెదుతోందని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన నివేదికలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కేవలం లక్ష లోపు మంది మాత్రమే జ్వరాల భారిన పడ్డారని కరీంనగర్లో 40వేల మంది, జగిత్యాలలో 18వేల మంది, సిరిసిల్లలో 16వేల మంది, పెద్దపల్లిలో 15,300 ల మంది అని చెప్పారు. ఇవన్నీ కాకి లెక్కలే అన్నారు. జగిత్యాల జిల్లాలోనే దాదాపు యాభై వేల మందికి పైగా విషజ్వరాల బారిన పడ్డారు. ఇరవై మందికి పైగా డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి ప్రమాదకరమైన విషజ్వరాల భారిన పడి మృతిచెందారన్నారు. మూడు, నాలుగు రోజుల క్రితమే సారంగాపూర్ మండలంలో ఒక సింగిల్ విండో సి.ఇ.ఓ విషజ్వరంతో చనిపోయాడు..! మల్లాపూర్ మండలానికి చెందిన యువకుడు విదేశాల నుండి వచ్చి వివాహం చేసుకున్న పదిహను ఇరవై రోజులకే విషజ్వరంతో చనిపోయాడని గుర్తు చేశారు. జగిత్యాల జిల్లాలోని ఏ ఒక్క ఆసుపత్రిని ఒక్క మంత్రి, బాధ్యుడైన ప్రజాప్రతినిధి పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. ఆసుపత్రుల్లో విషజ్వరాలకు సంబంధించిన మందులు అందుబాటులో లేవు..విషజ్వరాలకు సంబంధించిన మందులు బయట నుండి రోగులు కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. గత మూడు మాసాలుగా అజిత్రోమైసిన్, డైక్లోఫైన్ ఫార్ములాలకు చెందిన మందుల పంపిణీ జరగడం లేదు...ప్రస్తుతం విషజ్వరాలకు సంబంధించిన ట్రీట్మెంట్లో ఇవి కీలకమైనవి అని వైద్యులు చెబుతున్నారు!

మూడు మాసాలుగా ఆసుపత్రులకు నిధుల మంజూరు లేదంటున్నారు. కేసీఆర్ హాయాంలో ఆసుపత్రుల్లో ఉంచిన బఫర్ స్టాక్ మందులే ఇన్నాళ్లు వినియోగిస్తూ వచ్చామని, బఫర్ స్టాక్ పూర్తి కావడంతో మందుల కొరత తీవ్రంగా ఏర్పడిందని వైద్య సిబ్బందే చెబుతున్నారు..!

ఆసుపత్రి సూపరిండెంట్ల వద్ద ఉన్న ప్రత్యేక నిధుల నుండి అత్యవసర మందులు తెచ్చుకునే పరిస్థితి ఉందని వైద్య సిబ్బంది వాపోతున్నారు. ఇలాంటి వార్తలను సమైక్య పాలనసేవాళ్లమని కాంగ్రెస్ పాలన పుణ్యమా అని నేడు ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే కనిపిస్తున్నాయన్నారు. విషజ్వరాలే కాదు. ఆసుపత్రుల్లో సేవలు కుంటుపడ్డాయి. కేసీఆర్ కిట్లు అందడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకప్పుడు ఎక్కువ ప్రసవాలు జరిగితే ప్రైవేట్లో ప్రసవాల సంఖ్య తగ్గిపోయిందన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పారదర్శకంగా విష జ్వరాల నివారణ కోసం చర్యలు చేపట్టాలని సూచన చేశారు.

దావ వసంతసురేష్ మాట్లాడుతూ..
గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కొప్పుల ఈశ్వర్ జిల్లా మంత్రి హయంలో జగిత్యాల జిల్లాలోని ప్రతి గ్రామం పచ్చదనం పరిశుభ్రతతో అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏ ఉరికి వెళ్ళిన పరిశుభ్రత లోపించి ప్రజలందరు విషజ్వరాల బారిన పడుతున్నారు. ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజాపాలన పూర్తిగా విపలం అయింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో కరోనాను కట్టడి చేయగలిగాం అంటే అప్పుడున్న పాలనాధికారుల సమన్వయంతో పరిపాలనను కొనసాగించింది బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజల జీవితాలతోని, విద్యార్థుల జీవితాలతోని, రైతుల జీవితాల తోని చెలగాటం ఆడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజల జీవితాలతోని, విద్యార్థుల జీవితాలతోని, రైతుల జీవితాలతోని చెలగాటం ఆడుతుంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజల య్నెక్క అవసరాలను గుర్తించి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పీటీసీ మహేష్, మాజీ ఏఎంసి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, కౌన్సిలర్ దేవేందర్ నాయక్, అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, రూరల్ అండ్ అర్బన్ మండల నాయకులు పడిగేల గంగారెడ్డి, ఆనంద్ రావు, హరీష్, సన్ హిత్ రావు, నాయకులు వెంకటేశ్వర్ రావు, గాజుల శ్రీనివాస్, రిజ్వాన్, ప్రణయ్, ప్రతాప్, సుమన్, మనోజ్, చరణ్, ఆసిఫ్ ఖాన్, జావిద్, అఫ్రోజ్ తదితరులున్నారు.



## తెలంగాణ ఉద్యమకారునికి ఘన నివాళులర్పించిన గ్రామస్తులు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):**
ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన బోయినపల్లి లింగారావు నాల్గవ వర్ధంతికి నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో లింగారావు కుమారులు అరవిందరావు మరియు తక్కలపల్లి లింగారావు రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళు లర్పించినారు. తర్వాత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో హుజురాబాద్ నియోజకవర్గం వర్గం లో ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామం నుండి దాదాపుగా 12 మంది తెలంగాణ ఉద్యమంలో భాగంగా సైకిల్ జాత 10 జిల్లాలు తిరిగి చివరికి కెసిఆర్ కు పరిచయం చేసిన ఘనత లింగారావు అదేవిధంగా గ్రామంలో హాస్పటల్ ఆపదలో సొంత ఖర్చులతో గ్రామాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకున్న వ్యక్తి అలాగే ఇక్కడ ఆదుకున్న వ్యక్తి అలాగే గ్రామంలో ఉన్న ఈరోజు దుగ్గిరాల వెంకట్రావు విగ్రహం మరియు ఇక్కడున్న రామాలయం ముందుండి నడిపించిన ఘనత ఆయనదే అదేవిధంగా కుల మత విభేదాలు లేకుండా ప్రతి వారికి సహాయంలో ముందుండి నడిపించిన నాయకుడిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన గోపాల్పూర్ లో నాయకుడు బోయినపల్లి లింగారావు గారు ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న కులాల కతీతంగా ప్రజలు పాల్గొని ఆయన వర్ధంతిని విజయవంతం చేసినారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు సిపిఐ కర్రె లక్ష్మణ్ కమిటీ అధ్యక్షులు రాజేశ్వరరావు తంగెళ్ల రాజేందర్ కర్రే రాజు డ్రైవర్స్ యూనియన్ ఉట్కూరి సమ్మయ్య కంచర్ల సుభాష్ బోయినపల్లి లింగారావు సోనవేనా మొగిలి బత్తిని సారయ్య ఉట్కూరి కార్తీక్ అవునురి రాజయ్య తదితరులు డ్రైవర్స్ యూనియన్ ప్రజాసంఘాల నాయకులు సానుభూతిపరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం

గొల్లపల్లి సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
గొల్లపల్లి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన బీమ సంతోష్ వైఎస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి కమిటీ సభ్యులు ఆదివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పద్మపాని సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఐఈసి క్యాంప్ ను జగిత్యాల జిల్లా గొల్లపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. లింక్ వర్కర్ సమీరా మాట్లాడుతూ... 30 మంది హెచ్ఐవి సుఖ వ్యాధులు లక్షణాలు వాటి నివారణ మార్గాల గురించి మరియు టీబి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు.




భద్రాచలం పక్కన ఒక మారుమూల గ్రామ ప్రాంతంలో వరద నీరు భయంతో ఏకంగా వాటర్ ట్యాంక్ పై వినాయక విగ్రహాన్ని పెట్టి పూజిస్తున్న గ్రామస్తులు..



## సీతాఫల్మండి లో మట్టి గణపతుల పంపిణీ

సికింద్రాబాద్ సెప్టెంబర్ 08 (ప్రజామంటలు): సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి విశ్వశాంతి యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు సీతారాం మట్టి గణపతులను స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వి.జె. శేషగిరిరావు, బాలరాజ్, మల్లేష్, సాయికుమార్, గోవింద్, రాజమౌళి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



గొల్లపెల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘంలో మట్టితో చేసిన ప్రత్యేక గణపతి పూజలో పాల్గొన్న మహిళలు

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన బిల్లా యాదగిరి

వేలేరు సెప్టెంబర్ 08 (ప్రజామంటలు):
వేలేరు మండాలకేంద్రంలోని గ్రామంలో ప్రజలకు సమస్య వచ్చిందంటే నేనున్నానంటూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి నిరుపేదకుటుంబనికి చేందిన కూరపాటి వెంకటమ్మ ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సహాయంగా 50 కిలోల బియ్యంను అందించిన మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం గ్రామ అధ్యక్షులు ప్రభాకర్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, సంఘం పెద్దలు లక్ష్మినారాయణ, సాదనదాం, ప్రసాద్, క్రిస్టయ్య, మలేశ్, పద్మశాలి యూత్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, విజయ్ కాంగ్రేస్ పార్టీ నాయకులు రాజయ్య, రాజకోమురయ్య, రాజయ్య, యుత్ కాంగ్రేస్ నాయకులు శ్రీను, నాగరాజు, సునిల్, శ్రావాణ్, హరీష్, విజయ్, శివ తదితరులు పాల్లోన్నారు.



## స్వార్థం ఉంటే బాగుండు..

బిడ్డకు జన్మనివ్వాలనే స్వార్థంతో తన రక్తాన్ని పంచి
పునర్జన్మ పొందుతుంది తల్లి
తల్లిని బిడ్డలా చూసుకునే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు

బిడ్డ ఏడవకూడదనే స్వార్థంతో స్తన్యం అమృతంగా
మారుస్తుంది తల్లి .
తల్లి మనస్సు చెమ్మగిల్ల కూడదనే స్వార్థం బిడ్డకి ఉంటే
బాగుండు

బిడ్డ బుడి బుడి అడుగులతో మురిసి పోవాలనే
స్వార్థంతో చెయ్యిపట్టి అడుగులు నేర్పుతుంది తల్లి .
తల్లి నడవలేని స్థితిలో తనకు ఊతమవ్వాలనే స్వార్థం
బిడ్డకు ఉంటే బాగుండు

బిడ్డ కడుపు నింపాలనే స్వార్థంతో ఆకలి మరచిపోతుంది
తల్లి .
తల్లి ఆకలితో ఉండకూడదనే స్వార్థం బిడ్డకు ఉంటే
బాగుండు

బిడ్డ అన్నింటా ముందుండాలనే స్వార్థం తో సమయాన్ని
వెచ్చిస్తుంది తల్లి
తల్లి కోసం కొంత సమయం కేటాయించాలనే స్వార్థం
బిడ్డకి ఉంటే బాగుండు
బిడ్డ అవసరాలు తీర్చాలనే స్వార్థంతో తనకేమవసరమో
మర్చిపోతుంది తల్లి
తల్లికి ఆసరాగా నిలబడి తన అవసరం గుర్తించే స్వార్థం
బిడ్డకి ఉంటే బాగుండు.
బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే స్వార్థంతో కనిపించని
దైవాన్ని వేడుకుంటుంది తల్లి .
కనిపించే తల్లిలోని దైవత్వాన్ని చూడగలిగే స్వార్థం బిడ్డకి
ఉంటే బాగుండు
బిడ్డ కలలను నెరవేర్చాలనే స్వార్థంతో బిడ్డ కలనే తన
కలగా మార్చుకుంటుంది తల్లి .
తల్లి చిరకాల స్వప్నాన్ని నిజం చేయాలనే స్వార్థం బిడ్డకి
ఉంటే బాగుండు .
బిడ్డ నడిచే దారిలో వెలుగునింపాలనే స్వార్థంతో
కొవ్వొత్తిలా కరుగుతూ వెలుగునిస్తుంది తల్లి .
తల్లికళ్ళలో వెలుగు చెదరనివ్వకూడదనే స్వార్థం బిడ్డకి
ఉంటే బాగుండు
బిడ్డకి బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే స్వార్థంతో
తలకు మించిన భారాన్ని మోస్తుంది తల్లి .
తల్లి భారం కాదనే స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు ..
బిడ్డ తప్పులను సరిదిద్దాలనే స్వార్థంతో మృదువుగా
దండిస్తుంది తల్లి
తల్లి దండన దీవెనగా భావించే స్వార్థం బిడ్డకి ఉంటే
బాగుండు.
బిడ్డకు ఏ కీడు వాటిల్లకూడదనే స్వార్థంతో తల్లి
కల్మషంలేని ప్రేమను రక్షగా కడుతుంది
తల్లి గొప్పతనాన్ని ఎరిగి రక్షణ గా ఉండాలనే స్వార్థం
బిడ్డకి ఉంటే బాగుండు .
బిడ్డ దీర్ఘాయువు పొందాలనే స్వార్థంతో తన ఆయుష్షు
ను కూడా పోసుకోమంటుంది తల్లి .
తల్లి పై తను చూపించే ప్రేమకు దీర్ఘాయువు ఉండాలనే
స్వార్థం బిడ్డకి ఉంటే బాగుండు.

ధూళిపాళ్ళ మాధవికిషోర్,
గుంటూరు, 9949735253


## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.
mantalukathalu@gmail.com
-ఎడిటర్



జగిత్యాల టవర్ సర్కిల్ లో వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చేర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్.





# తెలంగాణ విప్లవ తేజం కాళోజీ"

## సెప్టెంబర్ 9... తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకునే కాళోజీ జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

"ఏ భాష నీది ఏమి
వేషమురా,
ఈ భాష ఈ వేషమెవరి
కోసమురా,
ఆంగ్లమందున
మాటలనగానే
ఇంత కుల్కెదవెందుకు రా,
తెలుగు వాడివై తెలుగు
రాదనుచు,
సిగ్గులేక ఇంక
చెప్పుటెందుకురా
అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు, సకిలించు
ఆంధ్రుడా చావ వెందుకురా,"!...

పర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా హెచ్చరించిన వారెవరూ లేరనేది వాస్తవం. అందుకే ఆయన జయంతి 'తెలంగాణ భాషా దినోత్సవం' అయింది.ఎక్కడో మరాఠాల కుటుంబంలో పుట్టి, వరంగల్‌కు వచ్చి స్థిరపడి 'నాది బడి పలుకుల భాష కాదు.. పలుకు బడుల భాష.. నా మాతృభాష తెలుగు' అని ఎలుగెత్తిన పోరాట యోధుడు. భయం అనేది ఎరుగని కలం వీరుడు కాళోజీ. ఆయన తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచాడు. ఎన్నో సార్లు నిజాం ప్రభుత్వం కాళోజీని వరంగల్లు నుంచి బహిష్కరించింది.


"నా గురించి చెప్పు కోవాలంటే ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తు వచ్చిన, అన్ని ఉద్యమాల్లో ధైర్యంగా పాల్గొన్న, ఎక్కడ అక్రమం జరిగినా దాన్ని ధిక్కరిస్తూ గేయమో, కథో రాసిన. నా గేయాలలో తొంభై ఐదు శాతం ఉద్యమాలపై రాసినవే. అవన్నీ గేయ రూపంలో ఉన్న స్టేటుమెంట్లే."

అలాంటి కలం వీరుడిని జ్ఞాపకం చేసుకుని నివాళులు అర్పించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ (సెప్టెంబరు 9, 1914 - నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణ రావు లేదా కాళోజీ లేదా కాళన్న" గా సుపరిచితులు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడ బడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం రాసినా, హక్కులడిగినా, ఉద్యమం నడిపినా, ప్రజా వాణికి ప్రతిధ్వనిగా నిలిచాయన. మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి. ఆజన్మాంతం తెలంగాణ ప్రజల అన్యాయాల గురించే తపించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ఉద్యమ కారుడు. ఆయన 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడింది.

'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి...అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు. ఆయన 1914, సెప్టెంబరు 9 న (కర్ణాటక) రాష్ట్రం, బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడ పడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయిత గా ప్రఖ్యాతి గాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహ మాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం ఆయన గేయాల్లో రూపు కడతాయి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలం, గళం ఎత్తిన ఈ శతాబ్దపు మేటి కవి కాళన్న. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది. ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాళోజీ, అటు తరువాత సిటీ కాలేజీలోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదువు కొనసాగించి మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదు లో హైకోర్టుకు అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే కాళోజీ గ్రంథాలయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్సరాల వయసులో జైలుశిక్ష అనుభవించాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసుతో కాళోజీ అనుబంధం విడదీయ రానిది. 1940 లో రుక్మిణీబాయితో వివాహం జరిగింది. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, బూర్గుల రామకృష్ణా రావు, పి.వి.నరసింహారావు వంటి వారితో కలిసి కాళోజీ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి వరంగల్లులో గణపతి ఉత్సవాలు నిర్వహించాడు. తెలంగాణలో అక్షరజ్యోతిని వ్యాపింప జేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945 లో పరిషత్తు ద్వితీయ మహా సభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను ఆయన అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసు కుంటారు. వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించి నందుకు ఆయనకు నగర బహిష్కరణ శిక్ష విధించారు. స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు, వారిని నాగపూర్ విశ్వ విద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాళోజీ పాత్ర అనన్యం. 1953 లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు.

1958 లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన మండలి సభ్యునిగా ఎన్నికై, 1958 నుండి 60 వరకు పనిచేసారు. రెండేళ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. ఆయన "ఆంధ్ర సారస్వత పరిషత్" వ్యవస్థాపక సభ్యుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడు. ఆయన తెలంగాణ రచయితల సంఘం అధ్యకునిగా, 1957-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యునిగా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు, కానీ ఓడి పోయాడు. కాకతీయ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా, భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ "సామాన్యుడే నా దేవుడు" అని ప్రకటించిన కాళోజీ 2002 నవంబరు 13 న తుదిశ్వాస విడిచాడు.



ఆయన మరణా నంతరం ఆయన పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అంద జేసారు.1992లో పద్మ విభూషణ్ - భారత రెండవ అత్యున్నత పురస్కారంబీ 1972 లో తామ్రపత్ర పురస్కారంబీ 1968లో "జీవన గీత" రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారంబీ బూర్గుల రామకృష్ణా రావు మెమోరియల్ మొదటి పురస్కారంబీఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారంబీ "ప్రజాకవి" బిరుదుబీ ఆంధ్ర ప్రదేశ్ లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలుబీ రామినేని ఫౌండేషన్ అవార్డుబీ గాడిచర్ల ఫౌండేషన్ అవార్డుబీ కాకతీయ విశ్వ విద్యాలయంవరంగల్ వారు 1992 లో డాక్టరేట్‌బీ 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డుబీ 1996లో కళసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం పొందారు. ఆయన మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర భాషా గ్రంథాలను తెలుగులో అనువదించాడు. 1943 లోనే ఆయన కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో హైదరాబాదులో ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన అణా గ్రంథమాల సంస్థ తన పద్నాలుగో ప్రచురణగా ప్రచురించింది. ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర మహాసభ, తెలంగాణ రచయితల సంఘం సంస్థల నిర్మాణలలో కాళోజి భాగం ఉంది. పాములపర్తి

నరసింహారావు లాంటి ఎందరికో ఆయన సాహిత్యంలో, రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు. విశాలాంధ్ర సమస్యలు గమనించి ఆయన 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కలిశాడు.

అన్ని సందర్భాలలో అసలుసిసలైన తెలంగాణ వాదిగా జీవించాడు. పర భాషా జ్ఞానాన్ని సంపాదించు కోవడం అవసరమే. కానీ, ఆ సాకుతో అమ్మ లాంటి మన భాషను నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పు. నేటి తరం. తెలుగు పదాలనే మర్చిపోతోంది. ఈ పరిస్థితి పోవాలి. మన తేట తెలుగు భాషకు పూర్వ వైభవం రావాలి అని పరితపించాడు. తెలంగాణ పలుకు బడితో ప్రజల మాట, వ్యధలను ఆయన వ్యక్తం చేసిన తీరు అమోఘం. అందరికీ ఆదర్శ ప్రాయం. కాళోజీ జయంతి సెప్టెంబర్ 9 ని "తెలుగు మాండలిక భాషా దినోత్సవం" గా జరుపు కోవడం సమంజసం.